

స్నేహితురాళ్ళని వెంటబెట్టుకుని వెయిటింగ్ రూమ్ నుంచి ఆఫీసురూమ్‌కి బయలుదేరిన మాలతి కాలేజీమెయిన్ గేటులోంచి లోపలికి వస్తున్న వ్యక్తిని చూసి ఆగిపోయింది. మాలతి అనబడే పంజాబ్ మెయిల్‌తో సరిసమానంగా నడవలేక అవస్థ పడుతున్న స్నేహితురాలు పద్మ ఆ విసురులో నాలుగు అడుగులు ముందుకువేసి మెయిలు ఆగిందని గ్రహించి తత్కారణ విశేషాన్వేషణాత్కంలో ఆగి, ఆమె (మాలతి) చూపు గేటు వైపు కేంద్రీకృతం కావడం చూసి తానూ అటు చూసింది.

సంగతి అర్థం అయి "ఓహో !" అంది వెటకారంగా.

సారథి సరదాగా కబుర్లు చెబుతూ ఓ మిత్రుడిని వెంటబెట్టుకుని వస్తున్నాడు. ఆడపిల్లలిద్దర్నీ చూసి వాళ్ళ దగ్గరకు వచ్చాడు

"నమస్తే" అన్నది పద్మ నవ్వుతూ.

"ఏమిటి విశేషాలు ?" అన్నాడు సారథి సమాధానంగా.

"ఏమున్నాయ్ ? .... ఎప్పుడొచ్చారు ?" అన్నది పద్మ.

"అంతా రెండుగంటలయింది. భోజనం కాంగానే మా చెల్లెలో విచిత్రమయిన కబురు చెప్పింది. నిజానిజాలు కనుక్కుపోదామని వచ్చాను. లక్ష్మీనారాయణగారు క్లాసుకు వెళ్ళారా ?" అన్నాడు సారథి.

"లేదు. స్టాఫ్ రూమ్‌లోనే ఉన్నట్టున్నారు" అన్నది పద్మ అటువేపు చూస్తూ.

"మీ రెక్కడికి బయలుదేరారు ?"

"ఆఫీసురూమ్‌కి. జీతం కట్టి రావాలి."

"వెళ్ళిరండి. మేం మాస్టారితో మాట్లాడు తాంటాం" అన్నాడు సారథి. ఆడపిల్లలిద్దరూ కదిలాక "రావోయ్ మూర్తీ !" అన్నా డతను స్టాఫ్‌రూమ్ కేసి దారితీస్తూ.

స్టాఫ్‌రూమ్‌లో లక్ష్మీనారాయణగారొక్కరే పడక కుర్చీలో పడుకుని ఉన్నారు. ఆయన వాలకంచూడగా నేనుందాక్క్రిదేవిఉన్నదాం ట్లో అతిశయోక్తి ఏమీ లేదనిపించిం దతనికి. ప్రాక్టికల్స్ కోసం కాకపోయినా వాటిని అనుమానించేవారిమీద కలిగే కోపంతో పట్టుదల సాధిద్దా మనుకోవటంతో గల అమాయకత్వానికి, అత్యక్తికి లక్ష్మీనారాయణగారు అతి సహజమయిన ప్రతినిధి అనిపించింది.

అలికిడికి కళ్ళు తెరచిన లక్ష్మీనారాయణగారు బావమరిదినీ, శిష్యుణ్ణీ చూసి "రండోయ్ !" అన్నారు లేచి కూర్చుంటూ..

సారథి బల్లమీద కూర్చున్నాడు అతనితోబాటు వచ్చిన మూర్తి ఓ వారగా నిలబడ్డాడు.

"ఎప్పుడొచ్చావు ?" అన్నారు లక్ష్మీనారాయణగారు.

సారథి చెప్పాడు. చివరికి "ఏమిటీ గొడవంతా" అన్నాడు.

"మామూలే. గురు శిష్య సంబంధాల ప్రదర్శన" అన్నారాయన పేలవంగా నవ్వుతూ.

"ఇంతవరకూ ఏం జరిగింది ?"

"ఏమీ జరగలేదు. ఇందాక అతని తండ్రి వచ్చి వెళ్ళాడు. తన కొడుకు చేసిన పని కరెక్టయినదే నంటాడు. దీనికోసం నే చేస్తున్నదంతా అనవసరపు రభస ! అది మానుకోమనీ, లేకపోతే అనవసరంగా నా మర్యాదే పోతుందనీ హెచ్చరిక చేసి వెళ్ళిపోయాడు."

"ప్రిన్సిపాలుగా రేమన్నారు ?"

"ఏమంటారు ? పట్టుదల తగదం టారు. తప్పినా ఆ పని చెయ్యనని చెప్పాను" అన్నారు లక్ష్మీనారాయణగారు.

"బావుంది" నిట్టూర్చాడు సారథి.

"బావుండటం ? .... అమాయకురా లయిన అమ్మాయికి ప్రేమలేఖ వ్రాయటం అదేమంటే ఆవిడగారి కులగోత్రాలు తీయుతెన్ను తెన్నుటం, మందలించబోయిన మాష్టర్ని మడతపేచీలు వెయ్యటం .... అన్నీ బాగానే ఉంటాయి సారథీ ! విద్యావిధానంలో ప్రబోధనమయిన మార్పులు తేవా లంటారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరగా లంటారు. జరుగుతున్న దేమిటి ? .... అవార్యుడి తండ్రి ఏమిటో తెలుసా ? పెళ్ళిళ్ళ పెద్దమెంబరు" అన్నారు లక్ష్మీనారాయణగారు ఆవేశంగా.

"మళ్ళీ కోసారి పిలిచి చెప్పకపోయారా ?"


"అదేం చెయ్యదలచుకోలేదు సారథీ ! అతను క్షమాపణ పత్రం రాసి యివ్వాలి. అంతదాకా వదల్ను. లేదా 'డి. పి. ఐ' కీ, రిజిస్ట్రారుకీ రిపోర్టు చేసేది ఖాయం. నా ఉద్యోగం ఊడగొడతారు మహా అయితే. పోతే పోనివ్వు. ఈ అవమానంతో బ్రతుకుకన్నా అదే మంచిది."


బావగారిలో కలిగిన పట్టుదల ధోరణి అర్థంచేసుకోగలిగాడు సారథి. అతనిలో రకరకాలయిన ఆలోచనలు కలుగసాగాయి.

తాను పై నలియరు చదువుతున్నప్పుడు ఒక రోజున కాలేజీలో ఒక సంఘటన జరిగింది. ఆ రోజున కాలేజీలో ఏదో ఫంక్షను. అతిథులూ, విద్యార్థులూ అంతా వచ్చి కళా సదనంలో సమకూడారు. లక్ష్మీనారాయణగారు మాత్రం రాలే దని తెలిసి సారథి ఆయన కోసం గ్రౌండ్‌లోకి వచ్చాడు. టెన్నిస్‌కోర్టు దగ్గర ఆయనా, మరో నలుగురు లెక్చరర్లూ మాట్లాడుకుంటూ నిల్చుని ఉన్నారు. సారథివెళ్ళి రండి అని పిలవబోయే టంతలో—

ఆ కాలేజీలో ఒక కుటుంబానికి చెందిన నలుగురైదుగురు ఆడపిల్లలు వరసగా చదివారు. ఆ ఆడపిల్లల్లో మొదటి అమ్మాయికి పెళ్ళి సంబంధం నిశ్చయ మయింది. ఆ అమ్మాయికి కాబోయే భర్తా, ఆ అమ్మాయీ ఆమె తండ్రీ కలిసి వాళ్ళ ముందుగా నడిచి వెళ్ళారు.







# గుండె జబ్బు

వాళ్ళు వెళుతూండగా "హతోస్మి" అన్నా రెవరో.

"ఏం కథ ?" అన్నాడు మరో లెక్చరరు నాగేశ్వరరావు.

"ఏముంది ఒక మెంబరు డెబిట్లు" అన్నా డాయన.

"ఫర్వాలేదులెండి. ఇంకా ముగ్గు రున్నారు కదా ?" అన్నాడు నాగేశ్వరరావు.

ఈ సంభాషణకు విజయసారథికి కలిగిన అసహ్యం అంతింత కాదు. కాని వాళ్ళు తమ గురువులు. తమకన్నా అన్నింటిలోనూ అధికులుగా ఎంచబడినవారు. అందువల్ల అతనేమీ అనలేక పోయాడు.

తమ చమత్కారానికి, హాస్యప్రియత్వానికి నాగేశ్వరరావు అండ్ కో పగలబడి నవ్వుకుంటుంటే తానూ, లక్ష్మీనారాయణగారూ కళానదనం చేరుకున్నారు.

ఆరోజునుంచీ సారథికి ఆ లెక్చరరంటే ఒక రకమయిన అసహ్యం, కోపం. క్రమశిక్షణ నేర్పి, విద్యార్థుల నైతిక స్థాయిని పెంపొందించవలసిన అధ్యాపకులు అతి దయనీయమైన స్థితికి దిగజారి దారుణమయిన విధంగా ప్రవర్తిస్తుంటే కళాశాలలు ప్రేమ పాఠశాలలుగా, బేతాళకథావళులుగా తయారవక ఏం చేస్తాయి ? విద్యార్థుల్లో కొంత నిర్లక్ష్యం ఉంటుంది. నిజమే. కాని, సోషియబుల్ బిహేవియర్, అండర్‌స్టాండింగ్ మూవ్‌మెంట్ పేరుతో జరుగుతూన్న ఈ దారుణానికి ఆ నిర్లక్ష్యం ఎన్ని వెర్రితలలు వేస్తోంది ? అధ్యాపకులు ఏమాత్రం రిజర్వుడుగా ఉన్నా ఇది జరుగుతుందా ?

ఇప్పుడే జనార్దనరావు—సరళల వ్యవహారం ఏమిటి ? ఆ అమ్మాయి సరళ ఏ దిక్కూ మొక్కూ లేని కుటుంబంలోంచి వచ్చిందట. ఆ అమ్మాయి తండ్రి కులం వేరు. తల్లి కులం వేరు. అందుకు తోడు సదరు పితృదేవుడు పెళ్ళాన్ని, పిల్లని వదిలేశాడు. ఏం జరిగింది ? అన్నలు పడుతూ స్కాలర్‌షిప్పులతో ఆ అమ్మాయి చదువు ఎలాగో సాగుతోంది. సంఘం వారిని విచిత్రంగా చూస్తోంది.

ఈ జనార్దనరావు ఆ అమ్మాయికి ప్రేమలేఖ వ్రాశాడు. ఆ సంగతి ఆ అమ్మాయి క్లాసుకి వెళ్ళి మేడమ్‌కి తెలిపింది. ఆవిడగారు తప్పంతా సరళదే నని తీర్పు ఇచ్చి ఆ అమ్మాయికి వార్నింగు ఇచ్చింది. లక్ష్మీనారాయణగారు ఆ ఉత్తరం రాసింది జనార్దనరావేనని రూఢిపర్చుకుని అతన్ని పిలిపించి అడిగితే అతను "అంత మహాపతివ్రతామతల్లేం కాదులెండి మాష్టారూ ! ఫరవాలేదు" అన్నాడు.

లక్ష్మీనారాయణగారికి సహజంగా వళ్ళు మండింది. మాటా మాటా పెరిగింది. ఆ కుర్రాడిని తన ప్రవర్తనకి, ఆ అమ్మాయికి క్షమాపణ వ్రాసి ఇవ్వమన్నా రాయన.

ఇవ్వనన్నా డతను.

ఆరోజు సాయంత్రం లోపల ఇవ్వకపోతే అతని ప్రవర్తన గురించి విశ్వవిద్యాలయ రిజిస్ట్రారుకీ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్‌కీ రిపోర్టు చేస్తానని చెప్పేశాడు లక్ష్మీనారాయణగారు.

జనార్దనరావు నిర్లక్ష్యంగాతలెగురవేసి వెళ్ళిపోయాడు. లక్ష్మీనారాయణ పట్టుదల పెరిగింది.

"పైగా ఇది అతి సామాన్యమయిన విషయమనీ దీనికోసం బాధపడటం అవివేకమనీ సలహాలు .... తల్చుకుంటుంటే ఒళ్ళు మండిపోతోంది సారథీ !" అన్నాడు లక్ష్మీనారాయణగారు.

అవర్ అయిపోయినట్టు గంట కొట్టారు. సారథితోబాటుగావచ్చిన మూర్తి "ఇప్పుడే వస్తాను సారథిగారూ !" అంటూ బయటికి వెళ్ళాడు. అతను వెళ్ళిపోయాక "అత నెలా తెలుసు మీకు ?" అనడిగాడు లక్ష్మీనారాయణగారు బావ మరదిని.

"నా ఎలక్షన్‌లో నాతోబాటు తిరిగాడు కదూ ? అన్నాడు సారథి.

---

పెద్ద మనిషి - అబ్బాయీ! లోపల ఎడిటరుగారు ఏం చేస్తున్నారు?

ప్యూన్ - చాలా ముఖ్యమైన పనిలో వున్నారండీ!

పె. మ.-ఏమిటది?

ప్యూన్ - అమ్ముడు పోని పత్రికలు లెక్క పెట్టుకుంటున్నారండీ.

వి. ఆర్. (చిలకలపూడి)

---

"నిజమే" గుర్తు తెచ్చుకున్నాడు లక్ష్మీనారాయణగారు.

సారథి గుమ్మంవైపు చూశాడు. మాలతి, పద్మ లోపలికి వచ్చారు.

"మిమిద వూహా కొప్పడిపోతోంది సారథి గారూ మీ ఆవిడ !" అన్నది పద్మ లోపలికి రాగానే.

"ఏం కథ ?" అన్నాడు లక్ష్మీనారాయణగారు నవ్వు తెచ్చుకుంటూ.

"ఒక్కేముంది ఉద్యమన్నా రాయలేదుట" అన్నది పద్మ.

"సాయంటే."

"మాలతీ ! మాట !" అంటూ బయటికి దారి తీశాడు సారథి. ఇద్దరూ బయటికి వచ్చారు.

"ఆ జనార్దనరావు ఎలాంటివాడు ?"

సారథి అడిగే ఆ ప్రశ్న అడగటంతో ప్రశ్నే కత లేకపోలేదు. తోటి విద్యార్థుల మంచి చెడ్డలను విచక్షణగా గ్రహించగలశక్తి ఆమెలో ఉన్నంతగా చాలా తక్కువమందిలో ఉంటుంది. గత రెండేళ్ల తమ పరిచయంతో అత నా విషయం గ్రహించగలిగాడు.

"చాలా మొరటు మనిషిలా ఉంటాడు" అన్నది మాలతి.

"సరళ ?"

"ఆ అమ్మాయి అమాయకురాలు. ఆరోజు నుంచీ ఆ అమ్మాయి కంటతడి పెడుతూనే ఉంది."

"కథ చాలాదాకా రావచ్చున్నమాట ?" అన్నాడు సారథి.

"అదే భయంగా ఉంది."

మూర్తి తిరిగి వచ్చాడు. తాజావార్తలు నివేదించాడు. దాని సారాంశం : జనార్దనరావు అండ్ కో వారు లక్ష్మీనారాయణగారి మీద బలప్రయోగం చేసయినా సరే ఆ కాయితాలు పైకి పోకుండా చెయ్యాలనే నిర్ణయంతో ఉన్నారుట.

"మవ్వూ, పద్మా క్లాసుకు వెళ్ళండి మాలతీ .... మిగతా విషయాలు తరువాత చెబుదువుగాని. ఇలా రావోయ్ మూర్తీ" అని అతన్ని తీసుకుని గేటువైపు బయలుదేరి వెళ్ళిపోయాడు.

*   *   *

సారథి సరాసరి రోడ్డుమీదికి వచ్చి ఎదురుగా ఉన్న కాఫీ హోటల్‌లోకి వచ్చి కూర్చున్నాడు మిత్రుడితో సహా. అతనికి కొంచెం దూరంలో మరొకతనితో కబుర్లు చెబుతూ కూర్చున్న ఒక సిల్కుచొక్కా కుర్రాడిని చూపించి "అతనే జనార్దనం" అన్నాడు మూర్తి రహస్యంగా.

సారథి అతనివంక చూశాడు. అతను ఎర్రగా సన్నగా ఉన్నాడు. నున్నగా దువ్విన క్రాపులోంచి ముందువైపు ఒక చిన్న కేశగుచ్ఛం వేలాడుతోంది. నిర్లక్ష్యానికి చిహ్నంగా చొక్కా లాలూకు మొదటి మూడు గుండీలూ లేవు. మెళ్ళో సన్నటి బంగారపు గొలుసూ, వేళ్ళకి ఉన్న ఉంగరాలూ, చేతికి ఉన్న రిస్టువాచీ అతని ఆర్థిక స్థాయిని వెల్లడిస్తున్నాయి.

అతని పక్కన ఉన్నవాడు కాలేజి విద్యార్థి అని పించలేదు సారథికి.

"అతను గణపతి అని ఏ రౌడీ" అన్నాడు ఉదాంతికంగా మూర్తి.

సారథి కాఫీకి ఆర్డరిచ్చాడు. సర్వర్ అది తెచ్చి బల్లమీద పెట్టాక "జనార్దనరావంటే ఎవరోయ్ మూర్తీ ?" అన్నాడు సారథి.

మూర్తి ఉలిక్కిపడి బిత్తరపోయాడు.

అవతల కూచున్న వాళ్ళమాటలు ఆగిపోయాయి. గణపతి సారథివంక చూస్తూ కూర్చున్నాడు.

"మా సరళకి ఉత్తరం రాకొట్టకే ? కను క్కుందామని" అన్నాడు సారథి స్మితంగా.

మూర్తికి ముచ్చెమటలు పోశాయి. సారథి అంటున్నదేమిటో అతనికి వినపడటం మానేసింది. దేవుళ్ళారా కుంపటి కొనితెచ్చుకున్నాన్రా దేవుడా అని విచారంలో పడ్డాడు.

(49-వ పేజీ చూడండి)

# గుండె నిబ్బరం

(10వ పేజీ తరువాయి)

"మాట్లాడవేమిటోయ్ భగవాన్లూ!" అన్నాడు సారథి గట్టిగా.

రెండోసారి ఉలిక్కిపడ్డాడు మూర్తి.

"సావీ సరళ క్లాసు ఎక్కడోవన్నా తెలుసా ?" అన్నాడు సారథి కాఫీ కప్పు కింద పెట్టేస్తూ.

"ఆ!" అన్నాడు నీరసంగా మూర్తి.

"పద వెళ్దాం!" అన్నాడు సారథి లేచి దారితీస్తూ. మూర్తి అయోమయంగా అతన్ని అనుసరించాడు. వాళ్ళు గుమ్మం దాటుతూండగా "ఎక్కడా మీరు?" అన్న మాట వెనకాల నుంచి వినపడింది.

"ఏమో ?" అని సమాధానం.

సారథి మూర్తితో సహా తిరిగి కాలేజీ ఆవరణలోకి ప్రవేశించాడు. అతను నిజంగానే సరళను కలుసుకోవా అనుకున్నాడు. ఆమె ఎలా ఉంటుందో కూడా తెలుసుకోకపోతే తన ప్లాను ఫెయిలవడం ఖాయం. అందుకే అతను మూర్తి సాయంతో ఆమె క్లాసుకి వెళ్ళాడు. క్లాసులో పాఠాలు చెబుతున్న లెక్చరరు నాగేశ్వరరావు సారథిని గుర్తుపట్టి "ఏమిటోయ్ ?" అన్నాడు.

"సరళను పంపిస్తారా ?" అన్నాడు సారథి.

ఆ పేరు వినంగానే క్లాసంతా ఒక్కసారి ఉలిక్కిపడింది ఆ పేరుగల శాల్తీ మీద జరుగుతూన్న ప్రచారకాండ ఎంతస్థాయిలో ఉందో తెలుసుకోడానికి అది చాలు.

నాగేశ్వరరావు సరళవంక చూసి "నిన్ను పిలుస్తున్నారు!" అన్నాడు ముభావంగా.

సరళ బయటికి వచ్చింది.

క్లాసుకి కొంత దూరంగా నడిచి "మీతో కొన్ని విషయాలు మాట్లాడాలమ్మా" అన్నాడు సారథి.

అతనెవరో ఏమిటో తెలియక పోయినా "అలాగేనండి" అన్నది సరళ.

"నాపేరు విజయసారథి. ఏథయి ఎనిమిది ప్యాసైంటును. మీ లెక్చరరు లక్ష్మీనారాయణగారి బావమరిదిని. మీకు అభ్యంతరంలేకపోతే ఈ జనార్దనరావుసంగతంతా పూసగుచ్చినట్లు చెప్పు" అన్నాడు సారథి. "ఆ రూము ఖాళీగా ఉంది అక్కడికి పోయి మాట్లాడుకుందాం" అన్నాడు మూర్తి.

ముగ్గురూ అక్కడ కూర్చున్నారు. సారథి సిరళనయనాలు అశ్రుసిక్తాలవటం గమనించాడు. గుండెనిబ్బరమూ, నిశ్చలతా లేని మరో వ్యక్తి అయితే ఆ క్షణాన పరిణామాలు దేముడికొదిలేసి పోయి జనార్దనరావుదవడ వాయగొట్టి ఉండేవాడు. మూర్తిలో అదేభావన కలిగింది. సారథిమాత్రం "విచారించకమ్మా! జరిగిందేమిటో చెప్పు" అన్నాడు వాత్సల్యంగా.

ఆమె కళ్ళు తుడుచుకుంది.

జనార్దనరావు కాలేజీలో ఆ ఏడే చేరాడుట. మిగతా వివరాలన్నీ మనకు తెలిసినవే. చేరిన రెండు నెలల తరువాత ఒకరోజున సరళ కాలేజీనుండి ఇంటికి నడిచి వెడుతూండగా అతనూ మరొకళ్ళూ కలిసి వెంటపడి ఏడిపిస్తూ ఉన్నాడుట. అప్పటినుంచీ ఆ కార్యక్రమం రెగ్యులర్‌గా కొనసాగుతూనేవున్నదట.

అలా వెనక వెనకాలే ఆమెను రకరకాల దుర్భాషలతో గాయపరుస్తూండేవాడట. ఒకరోజున సహించలేక ఆ విషయం ప్రిన్సిపాలుతో రిపోర్టు చేస్తానని బెదిరించిందట. అతను రెచ్చిపోయి ఇంకా అసహ్యంగా మాట్లాడడం సాగించాడుట.

ఆ తరువాత ఈ ప్రేమలేఖ వచ్చింది. "నా అన్న లాంటివారుగనుక సిగ్గు విడిచి చెబుతున్నాను సారథిగారూ! ఆ ఉత్తరం ఒక భోగందానికి రాసిందానిలా ఉంది. తల బద్దలుకొట్టుకు చచ్చిపోదామనిపిస్తుంది దాన్ని తల్చుకున్నప్పుడల్లా!" అన్నది సరళ.

మూర్తి కళ్ళు నిప్పుకోపటం ప్రారంభించటం గమనించాడు సారథి.

"ఇవాళ్టితో నీకాపీడ విరగడ అయ్యేట్లు చేస్తాను. నిశ్చింతగా ...." అంటుండగా కాలేజీబెల్ మోగింది.

"వెళ్ళమ్మా" అన్నాడు సారథి. సరళ అతని వంక కృతజ్ఞతతో చూసి తన క్లాసువేపు నడిచింది.

సారథి సరాసరి స్టాఫ్ రూమ్‌కి చేరుకున్నాడు మూర్తితో సహా. అప్పటికే నాగేశ్వరరావు మరో ముగ్గురు, నలుగురు లెక్చరర్లూ స్టాఫ్ రూమ్‌కి వచ్చివున్నారు. సారథి బావ—గురువుగార్ని బయటికి పిల్చి "ఆ రిపోర్టులు ఏవీ ?" అన్నాడు.

"దేనికి ?" అన్నాడు లక్ష్మీనారాయణగారు.

"చెబుతానుగా ఇవ్వండి" అన్నాడు సారథి.

ఆయన లోపలికి వెళ్ళి డ్రాయరు తెరచి ఆ రెండు కవర్లూ తీశాడు. సాటి అధ్యాపకులు వాటివంకా తనవంకా చూస్తూండటం గమనించి ఆయన వాటిని తీసుకొచ్చి బావమరిదికి అందిచ్చాడు. అవి తీసుకుని "మీరు పదినిముషాలు పోయాక గేటుదగ్గరకు రండి! .... పదవోయ్ మూర్తీ!" అంటూ వెళ్ళిపోయాడు సారథి.

లక్ష్మీనారాయణగారు లోపలికి రాంగానే "ఏమిటోయ్ హడావుడి ?" అన్నాడు నాగేశ్వరరావు.

"మీకు తెలీందేముంది ?"

"పది నిముషాలుపోయాక రమ్మంటాడేమిటి?"

"ఏమో ?"

"జనార్దనరావ్‌మీద సాధిద్దామని కాదుగదా ?"

"అదే" అన్నాడు లక్ష్మీనారాయణగారు కోటు తొడుక్కొంటూ. అందరికీ ఈ వ్యవహారం ఆసక్తికరంగానే కనపడింది ....

సారథి బయటికి రావటంతోటే జనార్దనరావు తాలూకు బలగం ఒకటేనుంచి చూడటం పసిగట్టడం గమనించాడు. వాళ్ళు నలుగురూ సిగరెట్లు కాలుస్తూ కాలేజీకి ఎదురుగా ఉన్న బడ్డీకొట్టు దగ్గర నుంచునివున్నారు విలాసంగా. సారథి సరాసరి అదే కొట్టుదగ్గరకు వెళ్ళి ఒక సిగరెట్లు, వక్కపొడిపొట్లామూ కొన్నాడు. అంతకుముందెన్నడూ అతను సిగరెట్లు కాల్చగా చూడని మూర్తి తెల్లబోయాడు. సారథి అతని భుజం మీద చేయివేసి "పదవోయ్ మూర్తీ! హోటల్లో కూర్చుని ఈ రిపోర్టులు సరిగ్గా ఉన్నాయో లేదో చూద్దాం" అన్నాడు అటు దారితీస్తూ. వాళ్ళు వెడుతూండగా "బిఫోర్ లాస్ట్ ఇయర్ అతను యూనియన్ సెక్రటరీరా" అని వినపడింది.

సారథి పోయి కుర్చీలో కూర్చున్నాడు.

అయిదు నిముషాలతరువాత వాళ్ళు నలుగురూ ఒకరి తరువాత ఒకరు వచ్చి కూర్చున్నారు. సారథి కవర్లోంచి కాయితాలు తీసి "లక్ష్మీనారాయణగారు రాగానేరాకాదు మూర్తీ!" అన్నాడు.

ఇందాక సరళతో మాట్లాడి వచ్చినప్పటినుంచీ మూర్తిలో అధైర్యం నశించింది. అతనికి సారథి అంటే గౌరవం. అతను ఫైనలియరు చదువుతూండగా, అతను సెక్రటరీగా పోటీ చేసినప్పుడు తాను అతనితో తిరిగాడు. అతని నిబ్బరం అతనికి తెలియనిది కాదు. ప్రస్తుతపరిస్థితిలో కూడా అతని విధానాలు అపజయంపొందే అవకాశంగాని, అతను అవమానింపబడే ప్రాబబులిటీగాని ఉండదు. అమాయకురాలయిన సరళకు ఈమాత్రం సహాయము పరోక్షంగానయినా చెయ్యగలుగుతున్నాడు తాను. జనార్దనరావు అతనిమిత్రులు ఎంతకయినా తెగించినవాళ్ళు. పలుకుబడి ఉన్నవాళ్ళు. అందుకని పిరికిగా వెనక్కి తగ్గటం—అందులో సారథివంటివాడి అండ ఉండగా—ఏమంత గౌరవప్రదం ? ఏమయినా కానియ్యి. దీని సంగతి అమీతుమీ తేలేదాకా తాను అతనితోపాటే ఉంటాడు. వీలయితే తనమిత్రుల్ని కూడా తీసుకువస్తాడు. అంతేగాని ......

"డి. పి. జ ఉత్తరం పోస్టుచేసేద్దాం. రిజిస్ట్రారుగారి ఉత్తరం నేను పర్సనల్‌గానే తీసుకు వెళ్ళి ఇస్తాను" అన్నాడు సారథి.

"ఏం రాశారో చెప్పలేదే ?" అన్నాడు మూర్తి.

"ఏముంది ? ఇలా జనార్దనరావు అనే కుర్ర

---

ఒక పల్లెటూరిలో నాటకం జోరుగా సాగుతోంది. ఆఖరి ఘట్టం దగ్గర పడింది. హీరో విలన్ పోట్లాట జోరుగా సాగింది. చూచుటకు ఎంతో భయంకరంగా వుంది. విలన్ చచ్చాడు. వెనుకనుంచి ఒన్స్‌మోర్ అని ప్రేక్షకుని గొంతు వినబడింది.

వెంటనే విలన్ పాత్రధారి ఇలా పలికాడు.

చచ్చినవాడు, బ్రతికితే ప్రేక్షకులు చనిపోయిన నన్ను చనిపోలేదనుకుంటారు.

జి. వి. శ్రీధర్ (మద్రాసు)

---

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17


అబలసుధ
స్త్రీలసమస్తవ్యాధులకు గ్యారంటీ: ప్రదరము, ఋతుశూల, అకాల ఋతువు, అత్యుష్టము, గుండెదడ, నడుము నొప్పులు మొ॥ హరించి బలము నిచ్చును.
ధర. రు 3
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ - 2

RATNAM'S N-OIL
అంగవరములు బలహీనత చెంది, చిన్న వైనతో తిరిగి యథాప్రకారం అంగ పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
మలక్ పేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

మీ అందానికి

గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవం, ముదిరూపును పోగొట్టి మీ ముఖానికి, చక్కని తేతదనాన్ని కాంతిని తెచ్చును మొటిమలు, మచ్చలు, ముడుతలు, ఎండకువచ్చిననలుపును పోగొట్టి, ముఖాన్ని తెలుపుచేసి మీ అందాన్ని రోజు రోజుకీ ఎక్కువ చేయును మొదటి పూతలోనే కొంత అందము వచ్చును. వాడిచూస్తే విడువరు అన్నిషాపులలోను దొరకును
జనితా ప్రొడక్ట్సు, ఏలూరు, (ఆంధ్ర)
రుద్ర ప్రాసెస్

కుటుంబంలోని
ప్రతి ఒక్కరికీ చాలా మంచిది



క్రిమిదోషాన్ని నివారించగల వేప నూనెతో ఇంపైన సుగంధంతో తయారు చేయబడిన మార్గో సబ్బు అతి లేత చర్మానికి కూడా వాడతగినది. మార్గో సబ్బుతో ...
మార్గో సబ్బు
కుటుంబం మొత్తం వాడతగిన సబ్బు
ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.
CMC 414 TE
సెల్ 18, టాక్సులు మినహా, చిల్లరధర 60 న. పై. లు.
దక్షిణాఫ్రికా ఆఫీసు 5/149 బ్రాడ్వే మద్రాసు-1.

# గుండెజబ్బు

వాడు ఇన్‌డిసిప్లిన్‌డ్‌గా ప్రవర్తిస్తున్నాడని, అతని పైన అవసరమైన చర్య తీసుకోమనీ !"

"అలా ఒక లెక్చరర్ రాయొచ్చా ! ప్రిన్సిపాల్ గారిద్వారా వెళ్లాలేమో ?"

"అవసరం లేదు. ఇది వ్యక్తిగతంగా తనకు జరిగిన అవమానానికి రిపోర్టు. కాపీ ఒకటి ప్రిన్సిపాల్‌గారికి ఇస్తున్నారు కదా ?" అన్నాడు సారథి.

"పోస్టుచేసి రమ్మంటారా ?"

"ఎందుకు ? లక్ష్మీనారాయణగా రిప్పుడు బయటికి వస్తాడు. అంతా కలిసి వెళ్లేటప్పుడే వేద్దాం !" అన్నాడు సారథి క్రీగంట 'మిత్రుల్ని' చూస్తూ.

నిప్పులమీద కూర్చున్నట్టుగావుంది వాళ్లకి. అతన్ని ఏం చెయ్యాలి? అతనికి జనార్దనరావు ఫలానా అని తెలిసినట్టు లేదు. అలా తెలిసే అంటే ఏమంటునా చెయ్యొచ్చు. ఇప్పుడెలా ?

సారథి లేచాడు. "మాష్టారుగారు వస్తున్నట్టున్నారు పద మూర్తీ" అన్నాడు కవర్ను జేబులో పెట్టుకుని బయటికి నడవబోతూ. "మిష్టర్" అని వెనకనుంచి కేక వినపడింది. వినపడనట్టు సారథి పావటలు మెట్టు దిగాడు.

"మిష్టర్" కేక ఈసారి అంగుళందూరంగా గట్టిగా వినబడింది.

సారథి ఆగి వెనక్కి తిరిగాడు.

"ఆ కవర్నిలా ఇస్తావా ?" అన్నాడు గణపతి.

"ఎందుకు ?" అన్నాడు సారథి.

"పోస్టు చేద్దామని !"

"థాంక్స్ ! ఆ పని నేను చేసుకోగలను లెండి!" అని వెనుదిరగబోయాడు సారథి. అతని బుజం మీద చెయ్యి పడింది. "ఇచ్చెయ్యి బ్రదర్ !" అన్నాడు గణపతి. మరుక్షణాన అతని చెయ్యి విరిగినంతపనయి విలవిల్లాడింది.

"వేషాలెయ్యకు మిష్టర్ ! .... జాగ్రత్త."

గణపతిచెయ్యి తిరిగి సారథి కాలర్‌దగ్గరకు రాబోయింది.

అంతే !

గణపతి మూడు పిల్లి మంత్రాలు కొట్టి నేల మీదపడ్డాడు. మొహమూ, మోకాళ్లూ గీరుకు పోయాయి. జనార్దనరావుతాలూకు మిగతా హంగుదార్లు స్థాణువుల్లా నిలబడ్డారు. సారథి సరాసరి జనార్దనరావుని పిలిచాడు.

కాలేజీనుంచి విద్యార్థులు, అధ్యాపకులు బయటకు వస్తున్నారు. అంతా ఈ యుద్ధాకాండ చూసి ఆగి గుమికూడారు.

"ఇప్పటికయినా అపాలజీ ఇస్తావా ?" అన్నాడు సారథి తాపీగా.

అనుయయాన జనార్దనరావును చూసినవాళ్లకు తనదికీ గుండెజబ్బు ఎందుకు పెరుగుతోందో అర్థంకావటానికి అవకాశం ఉన్నాయి. అతని మొహం పాలిపోయింది. ముచ్చెమటలు పోశాయి.

అతని ఆశలన్నీ గణపతిమీద పెట్టుకున్నాడు. అతనికే తీరాగా లేకుండాపోయింది. తా నొక లెక్కా ? అతని ప్రోద్బలంతో, మిగతామిత్రుల ప్రోత్సాహంతో తాను ఈ పనికి పడిగట్టాడు. ఈ విషయంలో వాళ్లు సహాయపడాకారేమో అంతవని తేలిపోయింది.

గణపతి లేచాడు. విజృంభించిన కసితో సారధి మీదికి రాబోయాడు. తిరిగి నేల కరుచుకున్నాడు.

"చెప్పు మిష్టర్" అన్నాడు సారధి రొప్పు అణుచుకుంటూ.

"రాసిస్తాను" అన్నాడు హీనస్వరంతో జనార్దన రావు.

*　　*　　*

స్టాఫ్ రూమ్‌లో కూచుని అపాలజీ రాయించి పుచ్చుకున్నాడు సారధి. అది లక్ష్మీనారాయణ గారిచేతికి అందించాడు. కృంగిపోయి దీనంగా కూచునివున్న జనార్దనరావుభుజం తట్టి "విచార పడకు బ్రదర్. ఇహ నీకొచ్చిన నష్టం ఏమీ లేదు. ఒక్క మాట మాత్రం గుర్తుంచుకో. ఆడ పిల్లకంట నీరుపెట్టించినవా డెవడూ ఇంత వరకూ సుఖపడలేదు. చెప్పుడుమాటలు విని ఈ చేటు తెచ్చుకున్నావు. ఆ స్నేహాలు మానెయ్యి. ఈ కాయితాలు ఆనాటిదాకా దాచను. గుర్తుంచుకో" అన్నాడు.

జనార్దనరావు మాట్లాడలేదు.

సారధి రిక్షాలు కేకేశాడు.

సరళ, పద్మ ఒక రిక్షాలో లక్ష్మీనారాయణ, మూర్తి ఒక రిక్షాలో ఎక్కారు.

"వస్తాం జనార్దనరావు .... నాగేశ్వరరావుగారికి జరిగిందంతా అయోమయంగా ఉందల్లేఉంది' ఆయనకి కూడా చెప్పివుంచు" అన్నాడు సారధి రిక్షా ఎక్కుతూ.

జనార్దనరావుమొహంలోకి చిరునవ్వు ప్రవేశించింది. రిక్షాలు కదిలాయి. ★

ఒక నగల వర్తకుడి గుమాస్తాకు పరధ్యానంగా ఉండటం అలవాటు. ఆ రోజు అతని వివాహం. గుమాస్తా తన కాబోయే భార్య వ్రేలికి ఉంగరం ఉంచుతూ 'ఇది కల్తీ బంగారమని రుజువు పర్చిన డబ్బు వాపస్ చేయబడును'... అని కసిక్కున నాలుక కరచుకొన్నాడు.

పి. గోపాలకృష్ణ (చేబ్రోలు)


సిద్ధమకరధ్వజము.

శరీరమునకు పటుత్వము, కాంతిపుష్టి, బలము కలుగజేయును.

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము

ఆలమూరు పోస్టు, చింతలూరు. తూర్పుగోదావరి జిల్లా.

ఏజెన్సి 1-2, రతన్ బజారు, మద్రాసు-3

ఎటువంటి ప్రదేశానికైనా

చమత్కారంగా పెయింటు వేయుటకు

షాలిమార్ సూపర్‌లాక్

సింథెటిక్ ఎనామెల్




- త్వరగా ఆరి, గట్టిగా పట్టివుండే మంచి నిగారింపుగల సింథెటిక్ ఎనామెల్
- లోపల, బయట వాడుటకు
- బ్రష్‌తోను, స్ప్రేతోను ఏ వస్తువును మీందైనా వేయవచ్చును.
- ఒక దానితో ఒకటి కలుపుటకు వీలైన 88 రంగులున్నాయి.

SHALIMAR PAINT, COLOUR & VARNISH COMPANY LIMITED.,

Calcutta • Bombay • Madras • New Delhi • Kanpur

(బర్మా, సిలోనులకు ఎగుమతిదారులు)